బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

- పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలి
- కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటది
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ వసంత, తదితరులు

జగిత్యాల, ఏప్రిల్ 25: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జగిత్యాల పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలమని, కష్టపడే వారికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ అమలు చేయని గ్యారెంటీలపై వాడవాడలా చర్చ పెట్టాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రారంభంలో గులాబీ జెండాను చూసి నవ్విన వారే నేడు గుండెకు హత్తుకుంటున్నారన్నారు. ఎంపీ అర్వింద్ కేసీఆర్, కేటీఆర్, కవితను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిని ఆయన మరిచారన్నారు. నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ అమలుకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి మాట్లాడుతూ, బీజేపీ శ్రీరాముడి పేరిట రాజకీయం చేయడం సరికాదన్నారు. నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మంచి నాయకుడని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ఉపాధ్యక్షుడు గోలి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు ఒల్లెం మల్లేశం, రాజ్‌కుమార్, నాయకులు దామోదర్ రావు, సమిండ్ల శ్రీనివాస్, సుధాకర్, యూత్ అధ్యక్షుడు గిరి, మహిళా విభాగం అధ్యక్షులు కచ్చు లత, విద్యార్థి విభాగం ఎంఏ ఆరిఫ్, కార్మిక విభాగం నాయకుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- ప్రజాసేవే తన లక్ష్యం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ఏప్రిల్ 25: ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గొల్లపల్లిలో గురువారం సాయంత్రం ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, తాను ఈ పార్లమెంట్ నియోజకవర్గంలోనే పుట్టి పెరిగానని, సింగరేణిలో కార్మికుడిగా 26 ఏళ్లు పని చేసినట్లు పేర్కొన్నారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని, ప్రజా సేవే లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. సాగు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్యం, నాయకులు లింగారెడ్డి, రాజశేఖర్, లింగారెడ్డి, రమేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి బోగస్ మాటలు

- పంటలకు బోనస్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్
- రాయికల్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం

కూరగాయలు విక్రయిస్తున్న మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సంజయ్, తదితరులు

రాయికల్, ఏప్రిల్ 25: కాంగ్రెస్ చెప్పేవన్ని బోగస్ మాటలు అని, పంటలకు బోనస్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలో గురువారం సాయంత్రం ఆయన బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డితో కలిసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ. 2500 చొప్పున ఎప్పుడు ఇస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయారని, పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ మోసపోయి గోస పడవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి-సురేందర్ నాయక్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: పట్టణంలో ర్యాలీ తీస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

సారంగాపూర్: మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

ఘనంగా మలేరియా దినోత్సవం

సారంగాపూర్/మారుతీనగర్/కథలాపూర్/మేడిపల్లి/కోరుట్లరూరల్, ఏప్రిల్ 25: జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, సారంగాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యాధికారులు, సిబ్బంది మలేరియాపై అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైద్యాధికారి శివకుమారి, కిశోర్, హేమలత, సులోచన, మోహన్ రెడ్డి, దామోధర్, సిరొజొద్దీన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో మున్సిపల్ అధికారులు, ఆరోగ్య, పారిశుధ్య సిబ్బంది అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మోహన్, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీలో వైద్యాధికారి సింధూజ, సూపర్‌వైజర్ నాగభూషణం, సుగుణ, లూసి, చిన్నరాజం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మేడిపల్లిలో నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి ప్రవీణ్‌చంద్ర, సీహెచ్‌వో దేవన్న, సూపర్‌వైజర్లు పద్మలత, పోచమ్మ, పుష్పలత, గిరిధర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, వైద్యాధికారులు తబస్సుమ్, అనిల్, సిబ్బంది ధనుంజయ్, ప్రవీణ్, మున్సిపల్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల/జగిత్యాల రూరల్, ఏప్రిల్ 25: జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డేకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ అక్రం, నాయకులు వెన్న మహేశ్, కోరుకంటి శ్రీనివాస్, మాడిశెట్టి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పసుపు క్వింటాలు @ రూ.15,926

మెట్‌పల్లి, ఏప్రిల్ 25: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 15,926, కనిష్ఠంగా రూ. 9,112, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 15,001, కనిష్ఠంగా రూ. 8,888, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 14,888, కనిష్ఠంగా రూ. 11,368 పలికింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 27912 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, ఏప్రిల్ 25: వెంకట్రావుపేట గ్రామంలో వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు మినుగు చంద్రశేఖర్ నానమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తోట శ్రీనివాస్, నర్సింగరావు, దశరెడ్డి, రవి, తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

మేడిపల్లి, ఏప్రిల్ 25: మేడిపల్లి మండలం కట్లకుంట, పోరుమల్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏవో త్రివేదిక పరిశీలించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువులు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం గట్ల అశోక్, సీసీలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మల్లాపూర్, ఏప్రిల్ 25: కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ మౌలాన కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన బీడీ కార్మికులు, టేకేదార్లతో కలిసి మేడేకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం మండలాధ్యక్షుడు గుడెల్లి రాజన్న, నాయకులు, కార్మికులు, టేకేదార్లు, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పనులు కల్పించాలి

పెగడపల్లి, ఏప్రిల్ 25: ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్ సూచించారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామాల్లో చేపట్టిన పనుల వివరాలను ప్రజావేదికలో చదివి వినిపించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి రూ.1,49,626 దుర్వినియోగం చేసినట్లు సామాజిక తనిఖీల్లో తేలగా, రికవరీకి ఆదేశించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు చిన్నయ్య, ప్రసాద్, సురేష్‌బాబు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 25: జగిత్యాలలోని అల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. గుండారపు రోహిత్ 85.86, కందులి సంజయ్ 62.86 పర్సంటైల్ సాధించారు. విద్యార్థులను అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అభినందించారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కృష్ణారావు, పక్కన వినోద్‌కుమార్ సతీమణి మాధవి, తదితరులు

- ప్రతి కార్యకర్తా గ్రామాల్లో ప్రచారం చేయాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి మాధవి

కొడిమ్యాల, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి మాధవి కోరారు. మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామంలో గురువారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ, 20 రోజులు గ్రామాల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకను గెలిపించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. హిమ్మత్‌రావుపేట మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ, బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి వినోద్‌కుమార్ రూ. కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. వినోద్‌కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్త తమ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, ఎంపీటీసీ బసనవేణి మహేశ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

తాండ్రాలలో ప్రచారం చేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ, నాయకులు

కథలాపూర్, ఏప్రిల్ 25: మండలంలోని తాండ్రాల, దూలూర్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అభివృద్ధి చేసే సత్తా ఉన్న నాయకుడన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ భూమయ్య, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, నాయకులు శంకర్, గంగాధర్, ఎంజీ రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఎండీ రఫీ, రజిత, విజయ, సంజీవ్, జలేందర్, తిరుజానీ, గంగారెడ్డి, దశగౌడ్, మహేశ్ పాల్గొన్నారు.


విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

విద్యార్థులకు అభినందన

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25: జిల్లా కేంద్రంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. ద్వితీయ సంవత్సరంలో అట్కాపురం శాలిని 990 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్, జూపాక మాధురి 989 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో గడిపెల్లి హాసిని 435 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్, సీఈసీలో ఆకుల సాత్విక 463 మార్కులు సాధించారు. విద్యార్థులను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

జగిత్యాల, ఏప్రిల్ 25: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎంవీ రమణ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం కర్తవ్యం' అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీ రమణ మాట్లాడుతూ, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు బాలకృష్ణ, తిరుపతి నాయక్, సులోచన, ఎంఏ దరి, రమేశ్ పాల్గొన్నారు.

వాటర్ కూలర్ వితరణ

ధర్మపురి, ఏప్రిల్ 25: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఎల్ఐసీ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన వాటర్ కూలర్‌ను గురువారం ఆలయ ఈవో శ్రీనివాస్‌కు అందజేశారు. ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్వీ ప్రసాదరావ్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్, ధర్మపురి బ్రాంచ్ మేనేజర్ ప్రేంసాగర్‌రెడ్డిని వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించగా.. ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. వేదపండితులు ముత్యాల శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు రమణయ్య, నరసింహమూర్తి, ఎల్ఐసీ సిబ్బంది తదితరులున్నారు.

కొప్పులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కొప్పులకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి, ఏప్రిల్ 25: పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కొప్పులను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, రాజేశ్వర్‌రావు, కొండయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, సంజీవరెడ్డి, జానీపాషా, విజయ్‌యాదవ్, రాజశేఖర్, లచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

పెగడపల్లి, ఏప్రిల్ 25: వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ జాడి రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, పక్కింటి వారికి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

ఫిట్‌మెంట్ 40శాతం పైగా ఇవ్వాలి

జగిత్యాల, ఏప్రిల్ 25: జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40 శాతంపైగా ఫిట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని పీఆర్సీ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంత్ రెడ్డి, ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, అశోక్ రావు, సత్యనారాయణ, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రచారం

మెట్‌పల్లి, ఏప్రిల్ 25: మెట్‌పల్లి పట్టణం, ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు.

మండల ఇన్‌చార్జి వైద్యాధికారిగా శివకుమారి

సారంగాపూర్, ఏప్రిల్ 25: సారంగాపూర్ మండల ఇన్‌చార్జి వైద్యాధికారిగా శివకుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న శివకుమారికి సారంగాపూర్ పీహెచ్‌సీలో అదనపు బాధ్యతలు అప్పగించారు. శివకుమారిని వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25: అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని డాక్టర్ అశోక్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచే వివిధ రకాల రంగవల్లులను విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో తీర్చిదిద్దారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గౌడ్, మెప్మా ఏవో, జిల్లా యువజన, క్రీడల అధికారి డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రకాశ్, అధ్యాపకులు లక్ష్మణ్, ఎస్ సందీప్, వేణు, సత్తయ్య, శ్రీనివాస్, తిరుమల్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్

కథలాపూర్, ఏప్రిల్ 25: బొమ్మెన గ్రామ శివారులోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వచ్చి కాలిపోవడంతో రూ. 35 లక్షల నష్టం జరిగినట్లు ట్రాన్స్‌కో ఏఈ జమీల్‌పాషా గురువారం తెలిపారు. తక్కళ్లపెల్లి శివారులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలపై కప్పిన టార్పాలిన్ కవర్ గురువారం సాయంత్రం వీచిన గాలికి ఎగిరి 11 కేవీ విద్యుత్ వైర్లపై పడింది. దీంతో సబ్‌స్టేషన్‌లోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వచ్చి ఆయిల్ బయటకు చిమ్మింది. ఈ ఘటనలో రూ. 35 లక్షల నష్టం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఈ సత్యనారాయణ, డీఈ తిరుపతి, ఏడీఈ రఘుపతి ప్రమాదం జరిగిన తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పోలీసుల తనిఖీలు

కథలాపూర్, ఏప్రిల్ 25: మండల కేంద్రంలోని కోరుట్ల-వేములవాడ రోడ్డుపై గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ నవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25: మండలంలోని మేడిపల్లి క్రాసింగ్ వద్ద ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్ లేని 10 వాహనాలను సీజ్ చేయగా, తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిని పట్టుకున్నారు. తనిఖీల్లో స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఏప్రిల్ 25: దొంగలమర్రి స్టేజీ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. సరైన పత్రాలు లేని ఆరు వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కోరుట్లరూరల్, ఏప్రిల్ 25: పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి గురువారం దాతలు రూ. 5,55,580 విరాళాలు అందజేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు. చిదురాల నారాయణ రూ. 1,11,116, అంబటి శ్రీనివాస్ రూ. 1,11,116, తోట రాజు రూ. 1,11,116, జుంబర్తి రమేశ్ రూ. 1,11,116, గుప్త రూ. 1,11,116 అందజేశారు.

చేపల వేటకు వెళ్లి మృత్యుఒడిలోకి...

కోరుట్లరూరల్, ఏప్రిల్ 25: మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన గౌడశెట్టి సాయిలు (48) అనే పశువుల కాపరి